# స్పందన




కాంట్రాక్టర్ శివరాజు తన డ్రాయింగ్ రూములో కూర్చుని ఆ సాయంత్రం వచ్చిన తపాలు చూస్తున్నాడు. నీలం రంగు కవరు అతని కళ్ళని ఆకర్షించింది. ఆత్రంగా అందుకుని, చింపి ఉత్తరాన్ని బయటికి లాగాడు. మనసులోనే చదువుకున్నాడు. అతని ముఖం విప్పారింది. సంతోషం ఉరకలేసింది.

ఆ ఉత్తరాన్ని రాసింది ఎవరో కాదు. లోకల్ ఎమ్.ఎల్.ఎ. లింగరాజు. లింగరాజు అఖండుడు. బాగా పలుకుబడి ఉన్నవాడు. తిమ్మిని బమ్మిని చెయ్యగలడు. బమ్మిని తిమ్మిని చెయ్యగలడు. తనకి మిత్రుడే కాదు, దూరపు బంధువుకూడా. తన శ్రేయస్సును కోరేవాడు. తన టెండర్ విషయమై చీఫ్ ఇంజనీర్‌తో మాట్లాడాడట. చీఫ్ ఇంజనీర్ రేపే బస్తీలో బిచాణా వేస్తున్నాడట. కలుసుకోమని రాశాడు. అంతకంటేనా? తప్పకుండా కలుసుకోవాలి. దక్షిణ తాంబూలాల విషయంలో కాస్త లిబరల్‌గా ఉండాలి. లక్ష రూపాయలు తనది కాదనుకుంటే నాలుగు లక్షలు సునాయాసంగా మిగుల్చుకోవచ్చు!

"తాతయ్యా! ఒరేయ్, తాతయ్యా!" గట్టిగా కేకేశాడు కాంట్రాక్టర్ కనకరాజు.

"వస్తున్నా, బాబయ్యా!" విసిరిన బంతిలా వచ్చి పడ్డాడు గదిలో. తాపీ మేస్త్రి తాతయ్య.

"రేపు మనం బస్తీ కెళ్ళాలి. పొద్దున్న ఎనిమిదింటికల్లా కారు తయారు చెయ్యమని చెప్పు డ్రైవరుతో."

"చిత్తం, బాబయ్యా. అలాగే." తాపీ మేస్త్రి తాతయ్య వెనక్కి తిరిగి, రెండడుగులు ముందుకి వేసి ఆగిపోయాడు. "మరే మరి..." ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తూ తటపటాయిస్తున్నాడు.

కనకరాజు తల ఎత్తి తాతయ్యకేసి చూశాడు. చేత నున్న ఉత్తరాన్ని టేబిల్ మీద పెట్టి, "ఏమిట్రా? ఏమైంది?" అని ప్రశ్నించాడు.

"ఇంకేముంది, బాబయ్యా, కొంప మునిగింది! బయట చినుకులు పడుతున్నాయి. మూగిన మబ్బుల వాటం చూస్తుంటే లోకాన్ని ముంచెత్తేలా గుంది" అన్నాడు తాతయ్య.

"ఊఁ— అయితే?" నొసలు చిట్లించాడు కనకరాజు.

"శనివారం మొదలైతే వారంరోజుల దాకా పడుతుందంటారు వర్షం. ఈ సమయంలో వారం రోజులపాటు వదల కుండా వర్షం పడితే ఇంకేమైనా ఉందా?"

"ఏం? మనం అర్జంటుగా పూర్తి చెయ్యవలసిన పనులేవీ లేవుగా?"

"పనుల గురించి కాదు, బాబయ్యా!" తాతయ్య గొంతు తగ్గించాడు. "రిజర్వాయర్ నిండా నీళ్ళున్నాయి. మనం కట్టిన గోడేమో సిమెంటుది కాదాయె! వారం రోజుల పాటు వదలకుండా వర్షం పడితే బంకమన్నూ, వచ్చి ఇటికెలూ ఆగుతాయంటారా?"

"ఓస్, అదా నీ అనుమానం?" కాంట్రాక్టర్ కనకరాజు గొల్లుమని నవ్వాడు. "గోడ పడిపోతుంది! అసలు గోడే పడిపోవాలి గానీ, మన పంట పండినట్టే. పడిపోయిన గోడ మళ్ళీ కట్టేందుకు ప్రభుత్వం మళ్ళీ టెండర్లు కోరుతుందా? ఈ దఫా పేరు మార్చి మరో పేరు మీద టెండర్ ఫారం భర్తీచేసి పంపిద్దాం! ఇంజనీరు మనచేతుల్లో వాడే గనక ఈ కాంట్రాక్టు కూడా మనమే సంపాదిద్దాం. ఒకవేళ మనకీ, ఆ ఇంజనీర్కు దక్షిణ తాంబూలాల వద్ద

# వి. ఎస్. చెన్నూరి

పేచీ వా పేచీ వచ్చిందనుకో! మినిస్టర్ దగ్గర్నించి ఒత్తిడి తీసుకొద్దాం. మనమనుకున్నంతా జరగాలేకాని, మన రొట్టె విరిగి నేతిలో పడ్డట్టేగా?" అన్నాడు తాతయ్య కళ్ళలోకి తమాషాగా చూస్తూ.

తాతయ్య మాట్లాడలేదు. తల గోక్కుంటూ నిలుచున్నాడు.

"ఒరేయ్, తాతయ్యా! నువ్వెట్ట సిరికి వెధవ్వి రా! మనం కట్టిన గోడ సిమెంటుది కాదు. మెడకాయ మీద తలకాయ ఉన్న వెధ వెవరూ అనలేడు. అసలది సిసలైన సిమెంటు గోడని ఇంజనీర్గా రిచ్చిన సర్టిఫికేటుంది. అసలా సర్టిఫికేట్ లేకపోతే బిల్లు పాసయ్యేదా? అంతా అయిన తరవాత నీకీ అనుమానం పట్టుకుందేమిట్రా, వెర్రి మొహమా?" కాంట్రాక్టర్ కనకరాజు చిన్నగా నవ్వాడు.

"అది కాదు, బాబయ్యా! మనం కట్టిన గోడ రిజర్వాయర్లోని నీటి ఒత్తిడికీ, వర్షం జోరుకీ తట్టుకోలేక కూలిపోయిందనుకోండి! రిజర్వాయర్లోని నీళ్ళంతా ఏమవుతాయి? ఊరిమీదికి ... మకు పడవూ? సముద్రంలాంటి ... ర్వాయర్ విరుచుకు పడితే ఊరేం ... తుంది? గొడ్డూ, గోదా, పిల్లాజె... ముసలీ ముతకా ఏమవుతారు? ఆ ... దేదో అర్ధరాత్రి అందరూ ఆద... నిద్రపోతుండగా జరిగిందనుకోండి. ... మాత్రం బతికి బయట పడతామా" అన్నాడు తాతయ్య దిగులుగా.

"హాయింటోరోయ్!" తమా... తం ఊపాడు కాంట్రాక్టర్ కనక... "ఎవరి మాట ఎలా ఉన్నా మన ప్రాణ... మాత్రం ఏ ఆపదా రాదు. ఇలా... రిజర్వాయర్లు ఎన్ని విరుచుకు... మన మేడమాత్రం చెక్కు చెద... ఒప్పుకుంటావా? వర్షం ఆగేదాకా మ... నీ పెళ్ళాం పిల్లలు మేడమీద గ... పడుకోండి! అవసరమైతే మే... వచ్చేస్తాం. సరేనా? వెళ్ళు!" అన్నా... కనకరాజు కాస్త వెటకారంగా.

"మన మాట కాదు, బాబూ, ఊ... జనం మాట! మనకైతే మేడుంది. ... రికీ మేడ లెక్కణ్ణించి వస్తాయి? ... గోడలూ, పూరిపాకలూ ఆగ... యంటారా? బీదా బిక్కీ ఏమై పోతారు...





BISON

బైసన్

• బనియన్స్ • అండర్ వేర్స్

• బ్రా • పెట్టికోట్ • జట్టీస్

BISON KNITTING COMPANY TIRUPUR-638604.

మానేజింగ్ పార్ట్నర్ : మిల్లర్ టి. రామస్వామి

బయట పడ్డట్టే. అవకాశం వదలకండి!" అంటూ ఎంత తన తలపైన ఉన్న మఱ్ఱి ఊడ పట్టుకున్నాడు తాతయ్య. ఊడ పట్టుకుని మీదికి ఎగబాకుతున్నాడు.

కనకరాజు అతి ప్రయత్నం మీద ఊడను అందుకున్నాడు కాని, ఎగ బ్రాకడం చేతకావడం లేదు. చేతులు జారి పోతున్నాయి. కాళ్ళు తడబడుతున్నాయి. కాని, ప్రాణభయంతో పట్టు మాత్రం వదలడం లేదు. కొమ్మమీదికి చేరుకున్న తాతయ్య చేతి నందించి మెల్లగా పైకి లేపుతున్నాడు. కనకరాజు సైతం కొమ్మ మీదికి చేరుకున్నాడు.

"హమ్మయ్య! ఇప్పటి కి గండం గడిచినట్టే. ఈ రాత్రంతా కొమ్మమీద గడిపేస్తే తెల్లవారిన తరవాత ఏం చెయ్యాలో ఆలోచించుకోవచ్చు!" అంటూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు తాతయ్య.

కనకరాజుకి కూడా గండం గడిచినట్టే అనిపించింది.

వెంటనే వెంకటలక్ష్మి, చంటాడూ గుర్తు కొచ్చారు. గుండెలు బరువెక్కి వాయి. లక్ష రూపాయలు వెచ్చించి ఆధుని కంగా కట్టించిన అందమైన మేడా, అందులో అమర్చిన విలువైన ఫర్నిచరూ, గాదెలోని ధాన్యం, కొట్టంలోని పశువులూ, గోడౌన్‌లోని సిమెంటు బస్తాలూ, షెడ్డులోని కారూ, ఐరన్ సేఫ్‌లోని కరెన్సీ, వెంకటలక్ష్మి మెడలోని వజ్రాల హారం ఒక్కొక్కటే గుర్తుకు రాసాగినాయి. గుండెలు మరింత బరువెక్కి క్రుంగిపో సాగినాయి.

ఊరంతా సర్వనాశనం కాగా, తన ఆస్తిమాత్రం దక్కుతుందా? ఇంత అనర్థానికి కారకు డెవరు? తనేగా? ఒక్కడి స్వార్థంకోసం ఎందరి నాశనానికి కారకు డయ్యాడు? ఎంత జననష్టం? ఎంత ఆస్తి నష్టం? ఎంత ధాన్యం నీటిపా లయిందో! ఎన్ని పశువులు తమ ప్రాణాల్ని పోగొట్టుకున్నాయో! తనకి మాత్రం ఇప్పు డేం మిగిలింది? ఒట్టి బూడిద!

కనకరాజు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. తనమీద తనకే అసహ్యం వేసింది!

ఇంతమంది తమ ప్రాణాల్ని పోగొట్టుకోగా తనుమాత్రం ఎందుకు బ్రతికి ఉన్నట్టు? ఈ ఘోరాల్ని చూడడానికా? గుండెలు బద్దలయ్యేలా ఏడవడానికా? చివరి క్షణంవరకు చిత్రహింసల పాలై తీసుకు చావడానికా?

కనకరాజుకి బావురుమని ఏడవా లనిపించింది కాని, బలవంతాన ఆపుకున్నాడు.

తూరుపు తెల్లబడుతూంది. చీకట్లు పారిపోతున్నాయి. వెలుతురు వ్యాపిస్తోంది.

కనకరాజు గుండె విపరీతంగా కొట్టుకుంటున్నది. కళ్ళు మూసుకుని ఎన్ని పాపాలైనా చెయ్యగలడు మానవుడు. కళ్ళు తెరిచి ఒక్క పాపం చూడలేడు. చీకట్లో జరిగిన ఈ పాపం వెలుతురులో చూడగలడా? ఏదో నిరీక్షణం కనకరాజుని భయపెడుతూంది.

తెల్లగా తెల్లవారింది. కనకరాజు మెల్లగా కళ్ళు తెరిచాడు. కాని, ఏమీ కనిపించడంలేదు. అంతా అలుక్కు పోయినట్టుంది. శరీరం మంచుముద్దలా గడ్డకట్టుకు పోయింది. నరాలు బిగుసుకు పోయినాయి. అవయవాలేవీ స్వాధీనంలో లేవు.

మఱ్ఱిచెట్టు క్రింద ముళ్ళ పొదలు. పొదల మధ్య బండరాయి. బండమీదికి చేరుకోగలిగితే పొదల్లోంచి బయట పడ వచ్చు. శరీరం మీద ఏవో పాకుతున్నాయి. పాములో, బల్లులో చూసుకొనే ఓపిక లేదు!

తాతయ్య మెల్లగా కొమ్మమీంచి క్రిందికి జారాడు. క్రింది కొమ్మ మీదికి చేరుకుని ఒడుపుగా బండమీదికి దూకాడు. కనకరాజుకి సూచన లిస్తూ క్రింద నిల్చున్నాడు. కనకరాజు భయం భయంగా కిందికి జారాడు. పట్టుదప్పి ముళ్ళపొదలో జారిపడ్డాడు. కనకరాజుని ముళ్ళపొదలోంచి బైటికి లాగేవరికి తాతలు దిగివచ్చినంత పనైంది తాతయ్యకి. కనకరాజు ముఖం గీసుకుపోయింది. మోచేతులూ, మోకాళ్ళూ దోక్కుపోయినాయి. ఒళ్ళంతా ముళ్ళు దిగబడ్డాయి. బట్టలు చిరిగి పీలికలయినాయి.

తాతయ్య కనకరాజుని పొదలోంచి తప్పించి ఓ ఎత్తయిన బండమీదికి చేర్చాడు. బండమీద కూచోబెట్టి అతని శరీరంలో దిగబడ్డ ఒక్కో ముల్లునీ ఓపిగ్గా లాగసాగాడు. కనకరాజుకి నరకం కనిపిస్తూంది. శరీరంలోంచి రక్తం చిమ్ముతూంది. కళ్ళలోంచి నీరు కారుతూంది. ముళ్ళన్నీ లాగేవరికి కనకరాజు శరీరం జల్లెడలా తయారైంది. ఒళ్ళంతా మంటలు! విపరీతమైన బాధ!

సూర్యుడు నడిమింట నిప్పులు చెరుగుతున్నాడు. కడుపులో ఆకలి దహించుకుపోతూంది. చెవులు మూతలు పడుతున్నాయి. నరాలు గుంజుతున్నాయి. నీరసం ముంచుకొస్తోంది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. ఆకలికి ఒక్క క్షణం ఆగలేడు కనకరాజు. అక్కణ్ణుంచి చూస్తే చుట్టూ సముద్రం. సముద్రం మధ్య దీవి గడ్డ. గడ్డమీద తనూ, తాతయ్యా! ఈ సముద్రం ఎప్పుడు ఇంకుతుందో! ఎన్నాళ్ళిలా ఆకలితో అలమటించాలో? ఒక్కసారి చుట్టూ పరికించి, గజగజలాడి పోతూ కెవ్వుమని కేకపెట్టాడు కనకరాజు.

"ఏమిటి, బాబయ్యా, ఏమైంది?" కంగారుగా ప్రశ్నించాడు తాతయ్య.

కనకరాజు నోట మాట పెగల్లేదు. భయం భయంగా ఎదురుగా ఉన్న మఱ్ఱి చెట్టుకేసి చూపాడు.

ఒక్కో కొమ్మకి ఒక్కో పాము. ఒక్కో ఆకుకి ఒక్కో తేలు. బల్లులు, జెర్రెలు, మండ్రగబ్బలు కొమ్మకొమ్మకీ, ఆకు ఆకుకీ అంటుకుని ఉన్నాయి.

ఒంటరి

ఫోటో— ఛ. వి. రెడ్డి (గుంటూరు)



"ప్రాణమంటే ప్రతి జీవికీ తీపే! మనలాగే అవీ ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని తలదాచుకుంటున్నాయి." తాతయ్య ఏదో చెబుతున్నాడు.

కాని, కనకరాజు వినిపించుకొనే స్థితిలో లేడు. రాత్రి తాను తలదాచుకున్నది ఈ చెట్టుమీదనే అన్న విషయం గుర్తు కొచ్చేవరికి తల తిరిగినట్టయింది. నిల్చున్నవాడు నిల్చున్నట్టే నిరుచుకు పడ్డాడు. తల బండకి కొట్టుకుంది.

"అబ్బ!" అంటూ తల పట్టుకుని కళ్ళు తెరిచాడు కనకరాజు. లేచి కూచుని కళ్ళు నలుపుకుని మరీ చూశాడు చుట్టూ.

తన తల కొట్టుకున్నది బండకి కాదు. మంచంకోడుకి. తా నున్నది దీవిగడ్డ మీద కాదు. తన గదిలో మంచం మీద! గదిలో ఇంకా దీపం వెలుగుతూనే ఉంది. తాను కన్నది కల అన్న విషయాన్ని గుర్తుకి తెచ్చుకుని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు కనకరాజు. రెండు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చుండిపోయాడు.

మెల్లగా లేచి టీపాయ్ మీద సిగరెట్ కేసు అందుకుని, లైటర్‌తో సిగరెట్ వెలిగించుకున్నాడు. కిటికీ దగ్గరకు చేరుకుని బయటికి చూశాడు. బయట వర్షం పడటం లేదు. తూరుపు తెల్లవారుతోంది. పశువుల కొట్టంలో పాలకోసం దూడలు అరుస్తున్నాయి. జీతగాళ్ళు ఎవరి పనులు వాళ్ళు చేసుకుపోతున్నారు.

కనకరాజు ముఖంలో సంతోషం వెల్లి విరిసింది. గట్టిగా ఓ సిగరెట్ దమ్ము లాగి గాలిలోకి వదులుతూ గదిలోంచి బైట పడ్డాడు. హాల్లో ఎదురైంది తన అర్ధాంగి వెంకటలక్ష్మి కుర్రాణ్ణి చంక వేసుకుని. కనకరాజు చంటాడి బుగ్గ మీద ముద్దెట్టుకున్నాడు. వీధి గుమ్మం దాటి బయటి కొచ్చాడు.

"నమస్కారం, బాబయ్యా!" అంటూ ఎదురొచ్చాడు తాపీ మేస్త్రి తాతయ్య.

కనకరాజు తాతయ్యకేసి తదేకంగా చూసి చిన్నగా నవ్వాడు.

తాతయ్య ఏమనుకున్నాడో ఏమో— "నాది ఒట్టి అనుమానపు బుర్ర, బాబూ! రాత్రి అనవసరంగా కంగారుపడి పోయాను" అంటూ చేతులు కట్టుకుని నిలుచున్నాడు.

కనకరాజు మాట్లాడలేదు. మౌనంగా నిలుచుని ఆలోచిస్తున్నాడు.

"బస్తీకి వెళ్ళాలన్నారుగా— డ్రైవర్ని మరో మాటు కేకయ్య మన్నారా?" అన్నాడు తాతయ్య, మౌనాన్ని భరించలేక.

కనకరాజు తల అడ్డంగా ఊపాడు. "వద్దు! మనం బస్తీకి వెళ్ళడం లేదు!" అన్నాడు. ఆ గొంతుకలో దృఢ నిశ్చయం ఉంగుమంది. ★

అనేపదార్థం కనిపిస్తాయి. సిగ్గుపడుతూమాట్లాడ్డం, ఓరగా చూడడం, ఇలాంటివన్నీ చేస్తుంది. హాయిగా ఆడుతూ పాడుతూ చదువుకోవలసిన వయసులో ఇలాంటి నవలలు చదివి మనసును అడ్డదార్లలోకి మళ్ళించుకోవడం ఎంతో బాధాకరమైన విషయం.

ఇలాటి నవలలు చదివి కొంతమంది అలాగే మాట్లాడుతూ ఉంటారు. మా ఇంటి పక్కన ఒక అమ్మాయి ఉంది. ఆ అమ్మాయిని ఎనిమిదవ క్లాసు తరవాత చదువు మాన్పించేశారు. అప్పటినించి మంచి, చెడ్డ అని లేకుండా ప్రతి నవల చదివి పారేస్తుంది. మొన్న ఆ అమ్మాయి మా ఇంటికి వచ్చింది. ఏవో మాటల్లో "ఎవరి కెలాంటి వాడొస్తాడో ఏం చెయ్యగలముండీ, అందుకనే ఆడదాని బ్రతుకు పువ్వుతో పోల్చారు. మన అదృష్టం కొద్దీ మంచి భర్త దొరికితే అదేపదివేలు" అంది. నేను తెల్లబోయాను. పదిహేనేళ్ళ పిల్ల అలా ఆరిందాలా మాట్లాడుతూ ఉంటే ఏమనాలో అర్థంకాలేదు.

కన్నె పిల్లల జీవితాలు పాడవకుండా ఉండాలంటే తల్లులు రంగంలోకి దిగాలి. యుక్తవయస్సు వచ్చిన కుమార్తెని స్నేహితురాలిలాగా చూడాలంటారు. కన్నె వయసులో ఉన్న పిల్లలకు తల్లి అన్ని విషయాలు చెప్పి, ఆ వయస్సులోని ఉద్రిక్తతలకు లోనుగాకుండా చూడాలి. లేకపోతే ఇలాంటి నవలలు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయి.

—ఎస్. లలిత (హైదరాబాదు)

## ప్రజల పాలిటి జలగలు

'వెట్టిబడిదారులు', 'దోపిడీదారులు', 'ప్రజల పాలిటి జలగలు' లాంటి పదాలు విన్నప్పుడు అవి పార్టీల ఉపయోగానికి ఉద్దేశింపబడిన అతిశయోక్తి పదాలు అని అనుకునేవాడిని. కాని, అవి అతిశయోక్తి పదాలు ఏమాత్రం కావని, వాస్తవ చిత్రీకరణ కుపయోగపడే అర్థవంతమైన పదాలు అని ఈ నా డనుకుంటున్నాను.

ఈ నాడు గ్రామాల్లోనూ, గిరిజన ప్రాంతాలలోనూ వడ్డీవ్యాపారులు మకుటం లేని మహారాజులుగా చలామణి అవుతున్నారు. ఆ ప్రాంతాలలో వాళ్ళు నంది అంటే నంది, పంది అంటే పంది. నేను విశాఖజిల్లాలోని ఒక గిరిజన ప్రాంతంలో కొంతకాలం నివసించాను. అక్కడి వడ్డీ వ్యాపారులవల్ల కొందరు పడిన, పడుతూన్న బాధలు వింటే హృదయం ద్రవించిపోవడం కాదు, ఒక్కసారిగా వాయుస్థితిలోకి మారిపోతుందేమోననిపిస్తుంది. ఆ వడ్డీవ్యాపారుల నిర్దాక్షిణ్యం చూస్తుంటే ఎంతటి సాత్వికుడైనా నక్సలైటుగా మారి ధనమదాంధులైన ఆ భూస్వాముల మస్తకాల మాలలతో ప్రతి జంక్షన్‌లోనూ తోరణాలు కట్టాలన్నంత ఆవేశం వస్తుంది.

నేను నివసించావన్న ప్రాంతంలో కొందరు వ్యక్తులు ప్రొఫెషనల్ వడ్డీ వ్యాపారస్థులు. మరికొందరు వ్యవసాయ వ్యాపారాలకి సైడ్‌బిజినెస్‌గా వడ్డీవ్యాపారం చేస్తున్న వాళ్ళు. ప్రొఫెషనల్ వడ్డీ వ్యాపారులు నెలకి 15 రోజులకి, వారానికి, రోజువారీ— ఇన్ని విధాలుగా తమ డబ్బుని వడ్డీకి తిప్పుతుంటారు. వడ్డీరేటు అప్పుకి వచ్చిన వాళ్ళ అవసరం తీవ్రత ననుసరించి పెరుగుతుంది. ఇతర ప్రాంతాల నుంచి కట్టుబట్టలతో వలస వచ్చిన వాళ్ళలో ఈనాడు 5, 6 ఇళ్ళు, కొంత భూమి, బంగారం కలిగిన వాళ్ళు ఉన్నారు. ఆ ఇళ్ళు తనఖా పట్టినవి. ఆ బంగారం తాకట్టు పట్టినది. ఆ భూములు కేవలం వడ్డీతో కొన్నవి. వీళ్ళు తమ డబ్బుని, బంగారాన్ని, దొంగలెక్కల పుస్తకాలని ఇంటిలో ప్రత్యేకంగా కట్టించిన అరలలో దాస్తుంటారు. అంటే, వీళ్ళు సంపాదించిన ఆస్తి తరతరాలు తిన్నా తరగకూడదని వీళ్ళ ఉద్దేశ్యం కాబోలు! కాని, వీళ్ళకి కంటినిండా నిద్ర పట్టదు. తిన్నది అరగదు. పాపం!

సైడ్‌బిజినెస్ చేసేవాళ్ళు ప్రొఫెషనల్స్‌కి ఏమాత్రం తీసిపోరు. వీళ్ళందరిలో ఎవరి దగ్గరనైనా ఇల్లు గానీ, నగలు గానీ తాకట్టు పెడితే, అవి ఇక అంతే. ఇంకో విచిత్రం ఏమిటంటే బాధ్యత గల ప్రభుత్వోద్యోగులు కొందరు (కొంచం ముందుగా వచ్చి ఉద్యోగం చేస్తున్న వాళ్ళు) తమకి బదిలీ అయినా సరే డబ్బు ఖర్చు చేసి కేన్సిల్ చేయించుకొని, కొత్తగా వచ్చిన తోటి ఉద్యోగులకి అప్పులిచ్చి వాళ్ళ జీతంలోనూ, జీవితంలోనూ అధిక భాగాన్ని పీల్చేస్తున్నారు.

ఇక కిరాణావ్యాపారులు. వీళ్ళు మధ్య, క్రింది తరగతుల ఉద్యోగస్థులకి కాతా ఇస్తుంటారు. నిత్యావసర వస్తువుల పూర్తి ధర పుస్తకంలో రాసుకుని, ఆ డబ్బుకి వడ్డీ పోగా మిగిలిన డబ్బుకి మాత్రం ఇస్తారు. అంటే, ఒక అతి చిన్న ఉద్యోగి తన కాతాలో రు. 100 వస్తువులు కొంటాడనుకుందాం. అతడు కొనే రు. 100 లకి రూపాయికి బేడ చొప్పున రు. 12—50 పోగా మిగిలిన రు. 87—50 కి మాత్రం సరుకును ఇస్తారన్నమాట. చిన్న ఉద్యోగస్థులకి ఇది ఎంత బాధాకరం? రు. 12—50 లతో అతని పాలబాకీయో, చాకలి బాకీయో, పనిమనిషి బాకీయో తీరుతుంది గద!

మలేరియాశాఖలో రోజుకి రు. 4—30 కూలి తెచ్చుకునే కూలీలకి లోకల్ మలేరియా ఆఫీసరు బాధ్యతపై కిరాణాకొట్టు వాళ్ళు కాతా ఇస్తున్నారు. (అది అంతతా ఒక పెద్ద గాథ!) ఆ కూలివాళ్ళకి ఇచ్చే బియ్యం, ఇతర సరుకులకికూడా రూపాయికి బేడ చొప్పున వడ్డీ తీసుకుంటున్నారు. ఇక వాళ్ళు ఏం తిని బతకాలి?

ప్రభుత్వం ఎంత కృషి చేస్తున్నప్పటికీ ధనిక, దరిద్ర తారతమ్యం మరింత పెరుగుతూనే ఉంది. ఎంతటివారికైనా అప్పు తీసుకోవలసిన అవసరం రావచ్చు. ఒక్కసారి అప్పు తీసుకున్న పాపానికి పతనమయ్యే పరిస్థితి ఏర్పడడం శోచనీయం. ఎంతో అభివృద్ధిని సాధించవలసిన మన గ్రామాలలోనూ, గిరిజన ప్రాంతాలలోనూ ప్రజల పాలిటి జలగలు సామాన్యుల రక్తాన్నంతటినీ పీల్చివేయక ముందే వాళ్ళని అరికట్టాలి. కాని, నా లాంటి అసమర్థులు కేవలం చూసి బాధ పడడం తప్ప చేయగలిగిందేమీ లేదు. అసలు డబ్బు పిల్లల్ని పెట్టే వ్యవస్థ పోవాలి. ఇది సామాన్యంగా కనబడే బృహత్తర సాంఘిక సమస్య. ఏమిటి దీనికి పరిష్కారం? ... మనిషిని మనిషి దోపిడీ చేసే ఈ దోపిడీ సాంఘిక వ్యవస్థ మారితే గాని 'గరీబీ హటావో' సాధ్యం కాదు, కాదు, కాదు.

—కవి వెంకట సత్యనారాయణరావు
(రామచంద్రపురం)


అబల నవల
మీ ఆలోచనా శక్తికి
పదును పెట్టి
నగదు బహుమతులు
గెలుచుకోనండి!
రు. 150, 75, 50, 25.
వెల : రు. 3—75 కాపీకి మీ ఊరి
ఏజంటును అడగండి.
లేదా రు. 4/- M.O. చేయండి.
వి. పి. పి. పద్ధతి లేదు.
ఏజెంట్లకు 25% కమీషను.
గీతా ప్రచార్, పురుషోత్తమ నగర్,
క్రోంపేట, మదరాసు—600 044.
DEVI



కేవలము ఒక్క
అవేదన్®
ప్లస్


సత్వరమైన, నిశ్చయమైన
నివారణ యిస్తుంది!
SQUIBB®
SARABHAI CHEMICALS PRIVATE LIMITED
® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు దీని లైసెన్సుడు ఉపయోగదారులు ఎస్‌సిపిఎల్.
Shilpi-SC-6A/74 Tel